# పంటకోతను మరియు ఇతర ఆశీర్వాదాలను పండుగలా జరుపుకోవాలి

పిల్లలకు బోధించేవారు H1b పాఠం చదివి అధ్యయనం చేయండి.

**ప్రార్థన:** "ప్రభువా, నీవు మాకు దయచేసిన అనేక ఆశీర్వాదాలకు నేను మరియు నా సంఘం కృతజ్ఞత ఒలిగి ఉండడానికి సహాయం చేయి"

స్థానిక ఆచారాలకు మరియు అందుబాటులో ఉన్న సమయానికి తగిన కార్యక్రమాలను ఎన్నుకోవాలి.

"మరియు నీవు గోధుమ కోతలోప్రథమ ఫలముల పండుగను, అనగా వారముల పండుగను సంవత్సరాంతమందు పంటకూర్చు పండుగను ఆచరింపవలెను" – *నిర్గమకాండం 34:22*

**1. దేవునికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు చెప్పడమెలాగో మీ సంఘానికి తెలుపడానికి సిద్ధపడండి.**

## నేపథ్యం

- వారముల పండుగను ఆచరించమని దేవుడు ఇశ్రాయేలీయులకు ఆజ్ఞాపించాడు. ఆ పండుగనే తర్వాత పెంతెకోస్తు అని అన్నారు.
- క్రీస్తునందు విశ్వాసముంచేవారు దేవునికి ప్రతిదినం కృతజ్ఞతలు చెల్లించాలి. ప్రపంచంలోని విశ్వాసులందరు దేవుడనుగ్రహించిన ఆశీర్వాదాలకు కృతజ్ఞత తెలుపుతూ సంవత్సరానికి ఒకసారి పండుగ జరుపుకుంటారు. సాధారణంగా అది పంట కోత సమయంలో ఉంటుంది. ఇది పాత నిబంధన లోని వారముల పండుగను పోలి ఉంటుంది.
- చాలా సంఘాలు పెంతెకోస్తును జరుపుకుంటారు. కాని కోత కాలపు పండుగను కాదు. వారా దినాన్ని పండుగలా ఎందుకు జరుపు కుంటారంటే, దేవుడు ఆ దినాన క్రొత్తనిబంధన ద్వారా విశ్వాసులకు జన్మనివ్వడానికి తన పరిశుద్ధాత్మను కుమ్మరించాడు. అది ఆత్మీయ పంటను కోసే పండుగ. ఎందుకంటే విశ్వాసులచేత ఏర్పడిన క్రొత్త శరీరంలోకి దేవుడు ఎంతో మంది యూదులను చేర్చాడు. వారు అనేక దేశాలలో చెదిరిపోయారు.
- దాదాపుగా అన్ని సమాజాలవారు ఏదో ఒక రకమైన కోతకాలపు పండుగను లేదా కృతజ్ఞతార్పణల పండుగను జరుపుకొంటారు. ఆ పండుగలో ప్రజలందరు చేరి దేవుడిచ్చిన ఆశీర్వాదాలను బట్టి ఆయనకు కృతజ్ఞతలు చెల్లిస్తారు. కొన్ని సంస్కృతులలో ఈ పండుగ విగ్రహారాధనతో కూడుకొని ఉంటుంది. అయితే కొన్నిసార్లు విశ్వాసులు వాటిలో పాల్గొని ప్రజల దృష్టిని విగ్రహాల నుండి అబద్ధపు దేవతల నుండి మళ్ళించి ఒక్కడే అయిన సత్యదేవునికి కృతజ్ఞతలు చెల్లించేలా చేస్తారు.



**నిర్గమకాండం 14:5 నుండి 15:18**లో గల వాక్యంలో దేవుడు ఇశ్రాయేలీయుల కొరకు ఏ అద్భుతం చేశాడో దానిని బట్టి దేవునికి కృతజ్ఞతలు చెల్లించడానికి మోషే ఏ పాటపాడాడో దేవుని ప్రజలు కృతజ్ఞతతో దేవునికి వందనాలు చెల్లిస్తూ ఎలా ఉత్సవం జరుపుకొన్నారో చూడండి.

**నిర్గమకాండం 15:14–21**లో తమ కృతజ్ఞతను వ్యక్తపరుస్తూ మిర్యాము మరియు ఇతర స్త్రీలు ఏ కీర్తన పాడారో చూడండి.

**2. మీ తోటి సేవకులతో కలసి రాబోయే వారమంతటి కొరకు కార్యక్రమ ప్రణాళిక తయారుచేసుకొండి.**

ఎప్పటికీ ఫిర్యాదులుచేస్తూ, సణుగుతూ దేవుడిచ్చే ఆశీర్వాదాలను బట్టి ఆయనకు కృతజ్ఞతలు చెప్పే అలవాటులేని విశ్వాసులుంటే, వారిని దర్శించండి. వారితో కలిసి ప్రార్థించండి. వారు దేవునికి ఏయే విషయాలనుబట్టి కృతజ్ఞతలు చెల్లించాలో వారితో కలిసి చర్చించండి. ప్రతిరోజు తమకు దేవుడనుగ్రహించిన వాటిని బట్టి కృతజ్ఞతలు చెల్లిస్తూ ప్రార్థించవల్సిన అవసరతను వారికి తెలిపి ప్రార్థించేలా ప్రోత్సహించాలి.

దేవునికి కృతజ్ఞతలు చెల్లిస్తూ పండుగ జరుపుకోవడానికి ఏర్పాట్లు చేయాలి.

ఒకవేళ మీ సంస్కృతిలో ఏదో ఒక విధానంలో కోతకాలపు పండుగను జరుపుకొనే ఆచారముంటే అన్ని మంచి విషయాలకు ఏకైక సత్యదేవుడే ఆధారమని వారు గుర్తించడానికి సహాయం చేయండి. జాతీయ పండుగలకు కూడా ఇది వర్తిస్తుంది. విశ్వాసుల ఆ పండుగలలో పాల్గొని ప్రేమపూర్వక సంబంధాలను నెలకొల్పుకోవాలి. అయితే వారికేవైనా పాపపూరిత అలవాట్లుంటే

వాటిని మానుకొని వాటి స్థానంలో ఆరోగ్యకరమైన మంచి అలవాట్లను పెంపొందించుకొని తమ విశ్వాసానికి మంచి సాక్ష్యంగా నిలవాలి. మరియు అందరిపై మంచి ప్రభావాన్ని చూపగలగాలి.

సాంస్కృతిక కార్యక్రమాలను అందరూ ఒప్పుకొనే తీరులో క్రైస్తవ ఉత్సవాలుగా మార్చడానికి క్రింద సూచించబడిన చిట్కాలను పాటించండి.

- ఈ విషయాన్ని చర్చించడానికి స్త్రీ, పురుషులను, యౌవనస్థులను సమావేశపర్చండి.
- ఆ ఉత్సవంలో పాటించే ఆచారాలు, గుర్తులు మరియు అర్థాల జాబితా తయారుచేయండి (ఆ జాబితా తయారు చేయడంలో విశ్వాసులు కానివారి సహాయం కూడా తీసుకొండి)
- ఈ క్రింది మూడు ప్రశ్నలకు జవాబులేమిటో చర్చించండి.

**సాంస్కృతికపరమైన సర్దుబాటు లేదా రాజీని గూర్చిన ప్రశ్నలు.**

1. ఒక ఉత్సవంలోని ఏ అంశాలు దేవునికి మరియు అధిక శాతం విశ్వాసులకు ఆమోదయోగ్యంగా ఉంటాయి?
2. ఉత్సవానికి సరిపోయే బైబిల్ కథలు లేదా బైబిల్ బోధనలు ఏవి?
3. ఉత్సవంలోని ఏ అంశాల స్థానంలో బైబిల్ సత్యాలను చేర్చాలి?

- ఆ ఉత్సవం ద్వారా మీ సంస్కృతిని గౌరవిస్తూనే ఒక్కడైన సత్యదేవున్ని గౌరవించే విధంగా ఆ ఉత్సవాన్ని రూపొందించండి.
- సాంస్కృతిక కార్యక్రమాలను క్రైస్తవ సంప్రదాయంలో ప్రదర్శించేటప్పుడు కొంతమంది అవిశ్వాసులను ఆహ్వానించండి వారికా ప్రదర్శన ఎలా అనిపించిందో చెప్పమనండి బహుశా వారి అభిప్రాయాలను బట్టి కొన్ని అవసరమైన మార్పులను చేయవల్సి రావచ్చు.

**ఉదహరణలు**

- ఒక ప్రదేశంలో, దేవుని నమ్మని ప్రజలు యౌవన స్త్రీలు, తల్లులయ్యేలా చేయమని వారి దేవతలకు ప్రార్థనచేస్తున్నప్పుడు అక్కడి విశ్వాసులు ఒక ప్రత్యేక ప్రార్థన కూడికను ఏర్పాటు చేశారు. మరియు యేసు నామంలో వారికి పిల్లలు కలగాలని ప్రార్థన చేశారు. అందరూ ఆసక్తితో ఎదురుచూశారు. తొమ్మిది నెలల తర్వాత కొత్తగా పెళ్ళయిన స్త్రీలందరూ తల్లులయ్యారు.
- మగపిల్లల కొరకు విగ్రహారాధన మరియు అనైతిక ఆచారాలతో కూడిన ఉపదేశ కార్యక్రమం ఆచరించే ఒక సమాజంలో నివసించే క్రైస్తవులు వారి ఆచారాలను విమర్శించడానికి బదులుగా దేవున్ని గౌరవించి, సాంస్కృతిక

విలువలను మరియు మంచి ప్రవర్తనను బోధించే “ఉపదేశ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇప్పుడు అవిశ్వాసులు కూడా తమ పిల్లలకు క్రైస్తవులే ఉపదేశ కార్యక్రమాన్ని” నిర్వర్తించాలని కోరుతున్నారు.

- దేవుడొక్కడే అని నమ్మి, ఆయనకే ప్రార్థిస్తున్నామని చెప్పే ప్రజలుండే చోట క్రైస్తవులు కూడా అలాగే ప్రార్థించారు. కాని యేసు నామంలో ప్రార్థించారు. అప్పుడు వారిలో చాలా మంది ప్రార్థనలను దేవుడు విన్నట్టుగా వారు గమనించారు అందును బట్టి ఎంతో మంది క్రైస్తవులయ్యారు.

**3. మీ జతపనివారితో కలిసి ఆరాధన సమయం కొరకు కార్యక్రమం రూపొందించండి.**

దేవుడు అద్భుతమైన విధానంలో తన ప్రజలను ఐగుప్తు సైన్యం నుండి ఎలా విడిపించాడో, మోషే మరియు అతని సోదరియైన మిర్యాము ఆ మహాగొప్ప సంఘటనను బట్టి ప్రజలు దేవునికి కృతజ్ఞతలు చెల్లిస్తూ ఉత్సహించడానికి ఎలా సహాయపడ్డారో వివరించే కథను నిర్గమ కాండం నుండి చదివి వినిపించండి లేదా నాటికగా ప్రదర్శించండి.

విశ్వాసులు కృతజ్ఞతార్పణలలో ఎలా పాల్గొనాలో మంచి స్నేహ సంబంధాలను ఎలా పెంపొందించుకోవాలో వివరించండి. ఎవరైనా విగ్రహాలకు లేదా ఆత్మలకు అర్పణలు చెల్లిస్తున్నట్టయితే లేదా వాటిని ఆరాధిస్తున్నట్టయితే వాటి స్థానంలో వారు ఏకైక సత్యదేవున్ని ఆరాధించెలా ఎలా చేయాలో వివరించండి.

విశ్వాసులు తాము దేవుని నుండి పొందిన ఆశీర్వాదాలనుబట్టి కృతజ్ఞతలు చెల్లిస్తూ సాక్ష్యాలివ్వాలి.

పిల్లలు తాము సిద్ధపర్చిన అంశాలను ప్రదర్శించాలి.

ప్రభురాత్రి భోజనం పరిచయం చేయడానికి యోహాను 6:47–51 చదవండి.

ఇద్దరు లేదా ముగ్గురు చొప్పున గుంపులుగా విడిపోయి ఒకరికొకరు ప్రార్థించండి. మరియు మనం దేవునికి కృతజ్ఞతలు ఎందుకు చెల్లించాలో చర్చించండి. అలాగే కృతజ్ఞతార్పణలు చెల్లించే కార్యక్రమాలను ఏర్పాటు చేసుకొనే విషయం కూడా ఆలోచించండి.

**కంఠత వాక్యం :** కీర్తన 69:30.



Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net